# <u>పత్రికా ప్రకటన</u>

తేది.28.07.2017.

## "ఆపరేషన్ ముస్కాన్" నిర్వహించిన నగర పోలీసులు

### *54 మంది అనాధ వీధి బాలలు మరియు బాలకార్మికుల గుర్తింపు*

తల్లిదండ్రుల నిరాధరణకు, నిర్లక్ష్యానికి గురైన వారు అలాగే ఊహ తెలియని వయస్సులో తప్పిపోయిన బాలలు సరైన పర్యవేక్షణ లేకపోవడం కారణంగా చెడునడతకు త్వరగా ఆకర్షించబడి నేరస్థులుగా, సంఘ వ్యతిరేక శక్తులుగా మారడం, దోపిడీకి గురికావడం, మత్తు పానియాలు, పదార్థాలకు అలవాటుపడి భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చేపట్టిన "ఆపరేషన్ ముస్కాన్" కార్యక్రమంలో భాగంగా ది.18.7.17న విజయవాడ పోలీస్ శాఖ అనాధ వీధి బాలలు మరియు కార్మికులను గుర్తించడం తద్వారా తల్లి దండ్రుల పర్యవేక్షణ లేక నిర్లక్ష్యానికి గురైన వారు, అలాగే వివిధ ప్రాంతాల నుండి ఇక్కడికి చేరుకున్న బాలలను వారి తల్లిదండ్రులకు లేదా తల్లి దండ్రులు లేని బాలలను ప్రభుత్వ ఆర్గనైజేషన్ లకు అప్పగించేందుకు చర్యలు తీసుకుంటున్న విషయం విధితమే.

ఈ క్రమంలో ది.28.7.17న పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు కమీషనరేట్ పరిధిలో "ఆపరేషన్ ముస్కాన్" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా తల్లిదండ్రులు ఉండి కూడా నిరాధరణకు, నిర్లక్ష్యానికి గురైన బాలబాలికలు, ఊహ తెలియని వయస్సులో తప్పిపోయిన బాలలు, అలాగే అనాధ బాలబాలికలు మొత్తం 54 మందిని రైల్వేస్టేషన్, పండిట్‌నెహ్రూ బస్‌స్టాండ్, హోటళ్ళు, మార్కెట్లు, రద్దీ కూడళ్ళు, వాణిజ్య సముదాయాల వద్ద గుర్తించడం జరిగింది. గుర్తించిన వారిలో 53 మంది బాలురు, ఒక బాలిక కాగా 42 మంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు, తెలంగాణా రాష్ట్రానికి చెందిన వారు 4, రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన వారు 4, గుజరాత్ రాష్ట్రానికి చెందిన వారు 2, కర్నాటక రాష్ట్రానికి చెందిన వారు 1 మరియు బీహార్ రాష్ట్రానికి చెందిన వారు ఒక్కరు ఉన్నారు.

ఈ సందర్భంగా బాలలను నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు స్వయంగా పలకరించి వారి వివరాలు అడిగి తెలుసుకుని, రోడ్లపై తిరుగకుండా చక్కగా చదువుకుని వృద్ధిలోకి రావాలన్నారు.

విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ బి.వి.రమణకుమార్ ఐపిఎస్ గారు మాట్లాడుతూ... తల్లి దండ్రుల పర్యవేక్షణ లేక నిర్లక్ష్యానికి గురైన బాలలు ఇంటి నుండి బయటకు వస్తున్నారని, వీరిలో కొంత మంది చెడు అలవాట్లకు లోనౌతూ చక్కగా గడపాల్సిన బాల్యాన్ని కోల్పోతున్నారని అన్నారు. ఇటువంటి బాలలను గుర్తించి వీరికి మంచి భవిష్యత్ అందించడం ద్వారా వారి జీవితాలు బాగుపరచాలనే సంకల్పంతో ప్రభుత్వం తరపున పోలీస్ శాఖ చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. ప్రతి సంవత్సరం జనవరి మరియు జూలై నెలలలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం జరుగుతుందన్నారు. గతంలో (ది.18.7.17న) నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్‌లో పోలీస్ శాఖ గుర్తించిన వారిలో ఎక్కువ శాతం మంది బాలల యొక్క తల్లిదండ్రులను గుర్తించి నిర్లక్ష్యంగా వ్యవహరించి పిల్లలను రోడ్లపై వదలకూడదని వారిని హెచ్చరించడం జరిగిందని, మిగతా వారిని ఉమెన్ & చైల్డ్ లేబర్ వెల్ఫేర్ శాఖ ద్వారా ఎన్.జి.ఓ. సంస్థలలో ఉంచి పర్యవేక్షిస్తున్నామని ఆయన తెలియజేశారు.

కార్యక్రమంలో జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ బి.వి.రమణకుమార్ ఐపిఎస్, లా&ఆర్డర్ 2 డిసిపి కాంతి రాణ టాటా ఐపిఎస్, ఏ.సి.పి. లు, ఎస్.ఐ.లు, చైల్డ్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధికారులు, బాలల సంరక్షణకు సంబంధించిన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

-- xx --